ఈద్గాలో మంత్రి లోకేష్ ప్రార్థనలు

గంజాయి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి : నారా లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి: బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం మంగళగిరి నగరంలోని ఈద్గా వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ గంజాయి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, 100 రోజుల్లో గంజాయి రాష్ట్రంలో అరికట్టాలి పోలీసులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గంజాయిపై తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు హోం మంత్రిని పార్టీ అధ్యక్షులు, పోలీసు ఉన్నత అధికారులను కలిసి వివరించటం జరిగిందన్నారు. నన్ను గెలిపిం చిన మంగళగిరి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇస్తూ, ప్రతి కార్యక్రమం చేసేందుకు ప్రణాళిక రుపోందించు కుంటానని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నేతలే టీడీపీ నేతలను దాడులు, హత్యలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చిలువూరులో మైనారిటీ సోదరుడిని క్రికెట్ బ్యాట్‌తో కొట్టి చంపింది నిజం కాదా, ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతియుతంగా ఓర్పుగా ఉండమన్నారనే విషయం గుర్తుంచుకోని దాడులకు దిగలేదని తిరిగి తమపై ఎలా ఆరోపణలు చేస్తారంటు ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయాలనే శాంతియుతంగా ఉన్నాము.గెచి కేవలం 10 రోజులు మాత్రమే అని 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే ఏం చేశారో చెప్పగలరా వైజాగ్ రిషికొండ వ్యవహారంపై ముఖ్యమంత్రి అధికారులకు నివేదిక సమర్పించమని కోరారు. ఋషికొండ లాంటివి రాష్ట్రంలో చాలానే జరిగాయి అని, అన్నిటి మీద నివేదిక వచ్చిన అనంతరం ప్రజల ముందు బహిర్గతం చేస్తామని లోకేష్ అన్నారు.

అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించిన లోకేష్

మంగళగిరి బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి నారా లోకేష్ మంగళగిరి అంజుమన్-యి-హిమా యతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం లోకేష్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి అందరితో ఫోటోలు దిగారు. వారు లోకేష్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఐపీడీకాలనీ ఈద్గా అధ్యక్షులు మీరు అబ్బాస్ అలీ పేర్కొన్నారు. సోమ వారం స్థానిక సంగడిగుంట ఐపీడీ కాలనీ ఈద్గాలో పవిత్ర బక్రీద్ పర్వదిన సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. మీరు అబ్బాస్ అలీ మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలగా ఈద్గా ను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నామన్నారు. దాతల సహకారంతో ఈద్గాను మరింత అభివృద్ధి దిశగా కృషి చేస్తామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుల మోహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో షామియనాలు, కార్పెట్‌లు, కూలర్‌లు, వాటర్ డ్రమ్ములు, మినరల్ వాటర్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈద్గా కమిటీ సభ్యులు, టీడీపీ రాష్ట మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ కరిముల్ల పాల్గొన్నారు.

30న కాబోతు రామస్వామి వర్ధంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈనెల 30వ తేదీన జరిగే కామ్రేడ్ కాబోతు రామస్వామి 68వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) గుంటూరు జిల్లా కమిటీ సమావేశం స్థానిక కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లోని సంఘ కార్యాలయంలో సోమ వారం తన్నీరు ప్రభుదాసు అధ్యక్షతన జరిగినది. ముఖ్యఅతిథిగా వ్యవసాయ కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో సంఘ నిర్మాణం బలోపేతం చేయాలని, ఉపాధి కూలీలు, మెట్ల సంఘాలను, కమిటీ లను ఎన్నిక చేసుకుందామని, వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కార దిశగా పోరాటాలను, ఉద్యమాలను రూపకల్పన చేసుకుని సంఘ అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రెంటాల కుమారి, షేక్ గౌస్, కంభంపాటి దేవుని దయ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉచిత కుట్టుశిక్షణ శిబిరం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నందు నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ ఉచిత కుట్టుశిక్షణ శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. శిక్షకురాలు కొలసాని లక్ష్మి కుట్టు విధానంలో తేలిక మార్గాలను శిక్షణ పొందుతున్న మహిళలకు వివరిస్తు న్నారు. ఈ శిబిరం సెప్టెంబర్ 10వ తేదీ వరకు కొనసాగుతుందని విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు సోమవారం తెలిపారు. శిక్షణలో పాల్గొంటున్న మహిళలకు శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

కొద్దిపాటి వర్షం

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలోని పలు గ్రామాలలో సోమ వారం కొద్దిపాటి వర్షం పడింది. గంటకు పైగా వర్షం కురిసింది. గత మూడు రోజులుగా అధిక ఉష్ణోగ్రత ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లారు. వర్షం రాకతో కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. వాతావరణం తేమగా ఉంది.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-తాడికొండ : ముస్లిం సోదరుల పవిత్ర దినమైన బక్రీద్‌ను సోమ వారం భక్తిశ్రద్ధలతో జరు పుకున్నారు. నియోజవర్గ కేంద్రమైన తాడికొండలోని పలు మసీదు సెంటర్ల నుండి బయలుదేరిన ముస్లిం సోదరులు బస్టాండ్ సెంటర్లో కలుసుకొని ర్యాలీగా ఈద్గా మైదా నానికి తరలి వెళ్లారు. బక్రీద్ ప్రాధాన్యత గురించి వివరించారు. లామ్, పొన్నెకల్లు, రావెల, నిడుముక్కల, బేజాతపురం, మోతడక గ్రామాలలో బక్రీద్ జరిగింది. అనంతరం ఒకరినొకరు బక్రీదు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగనం చేసుకోవటం కనిపించింది.

మంత్రి నాదెండ్లకు యస్‌టీయూ ఏపీ ఉపాధ్యాయులు అభినందనలు

విశాలాంధ్ర-తెనాలి : నూతనంగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాదెండ్ల మనోహర్‌కు సోమ వారం పలువురు అభినందనలు తెలియ జేశారు. యస్‌టీయూ ఏపీ తరు పున ఉపాధ్యాయులు నాదెండ్ల మనోహర్‌కు శాలువా, పూలమాలతో పూల బోకేను అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. యస్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు యస్.రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఏ.కె. జిలాని, తెనాలి ఏరియా కార్యదర్శి డివి సుబ్బారావు, కె.బెన్‌హర్‌బాబు, యం.మోహన్‌కృష్ణ, బి.నాగదాసు తదిత రులు నాదెండ్లను అభినందించారు. తెలుగుదేశం పార్టీ లీగల్‌సెల్ న్యాయవాదులు మద్ది మల్లిఖార్జునరావు, అభినందించారు.

పేదలు, బడుగుల పక్షాన పోరాడిన అక్షర యోధుడు రామోజీరావు



విశాలాంధ్ర-మంగళగిరి: రామోజీరావు గొప్ప మానవతావాదని, పేదలు శ్రమజీవుల పక్షాన కలంతో పోరాడిన అక్షర యోధుడని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. సోమవారం మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రామోజీ సంస్మరణ సభలో ఆయన కొని యాడారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లా డుతూ అణగారిన వర్గాల ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల సంక్షే మం అభివృద్ధి కోసం తన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రత్యేక శీర్షికల ద్వారా ఎంతగానో కృషి చేశారన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ మీడియా, సినిమా రంగాల ద్వారా తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించారన్నారు. ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, జోహర్లు తెలుపుతూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంస్కరణ సభలో జిల్లా కోఆర్డినేటర్ స్వాతి గౌడ్, రాష్ట్ర నాయకులు శివరాం బాబాజీ, తెర్లి మోహన్‌రావు, వుదతా శ్రీనివాసరావు, తిరువీధుల కిరణ్, సూర్య ప్రకాష్, గోపి, యోగి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి లోకేష్‌కి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు వినతి

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంపుదల చేయాలని, విద్యార్థి మెస్‌చార్జీలు పెంచాలని, అర్ధాంతరంగా తొలగించే విధానాన్ని అరికట్టి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కూల్స్ స్కావెంజర్స్‌కు వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, పార్ట్ టైం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి ఉండవల్లిలోని ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 86,500 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద మహిళలు మధ్యాహ్న భోజన పథకంలో గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నారని వారికి వేతనాలు పెంచడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి శ్రమను దోచుకుందని ఆరోపించారు. ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన ఒక్క రూపాయి వేతనం కూడా పెంచలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 134 ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న దాదాపు 1200 మంది ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని, వారికి వేతనాలు పెంచాలని, మహిళా కార్మికులకు 24/7 గంటల పని విధానాన్ని తొలగించి, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, హాస్టల్ సిబ్బంది సంఖ్యను పెంచాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్‌కి వినతి ద్వారా కోరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

మోడీ పాలన భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం

- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మోదీ పాలన వల్ల ఆంధ్రప్రదేశ్-తెలంగాణా రాష్ట్రాలకు పెను ప్రమాదమని, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ)వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గల సంపదను దోచుకోవటానికే మోదీ సర్కార్ దృష్టి సారిస్తుందని, కార్పొరేట్లకు, గుజరాతీయులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా సంపదను, మేధస్సును దోచి పెట్టాదానికే మోదీ సర్కార్ నిరంతరం పని చేస్తుందని ఆరోపించారు. ఈ దేశం నుంచి మోడీని భారతీయులు సాగనంపకపోతే భారత్‌కు అత్యంత ప్రమాదం పొంచి ఉంటుందన్న విషయాన్ని భారతీయులు గ్రహించి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను ప్రోత్సహించాలని కోరారు.

'ప్రజాదర్బార్'లో వినతుల వెల్లువ

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు ఉండవల్లి లోని నివాసానికి చేరుకుని నారా లోకేష్‌కు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. ఉదయం 7 గంటల ప్రాంతానికే వందలాదిమంది ప్రజలు వినతిపత్రాలతో ఇంటివద్ద బారులు తీరుతున్నారు. మంగళగిరి ప్రజలను తమ కుటుంబసభ్యులుగా భావించే లోకేష్ ప్రతిఒక్కరి సమస్యను వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. సోమవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యా యులు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న లోకేష్ సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానంటూ భరోసా ఇవ్వడంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

మాజీ సీఎం జగన్ ఇంటి వద్ద ఆంక్షలు తొలగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి లో మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత జగన్ ఇంటి వద్ద గతంలో రోడ్డుకు అడ్డుగా ఏర్పాటు చేసిన బారికేడ్లను, పోలీసు చెక్‌పోస్టులను అధికా రులు తొలగించారు. దీంతో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు, తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రజలకు దారి కష్టాలు తప్పాయి. జగన్ ముఖ్యమంత్రి కాగానే తాడేపల్లిలో ఆయన నివాసం వెనుక రోడ్డును మూసేశారు. అంతేకాకుండా అడ్డంగా బారికేడ్లు, పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్ నివాసం వద్ద రోడ్డుకు అడ్డుగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో సీతానగరం నుంచి రేవేంద్రపాడు, దుగ్గిరాల, తెనాలి వైపు వెళ్లడానికి ప్రజలకు దారి లేకుండా పోయింది. దీంతో ప్రజలు ఒకటిన్నర కిలోమీటర్లు దూరం అదనంగా వెళ్లాల్సి వచ్చేది. జగన్ నివాసం వెనుక నాలుగు లైన్ల రహదారితో పాటు పక్కనే కాలువపై ఉన్న రహదారిలో సైతం జనం రాకపోకలను అనుమతించలేదు. దీనివల్ల తాడేపల్లి నుంచి కుంచనపల్లి, వడ్డేశ్వరం, గుండిమెడ, మెల్లెంపూడి, రేవేంద్రపాడు వెళ్లేవారం దరూ చుట్టూ తిరిగి వెళుతున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో ప్రజలు విన్నవించారు. ఇప్పటికైనా జగన్ నివాసం వెనుక ఉన్న రోడ్డులో రాకపోకలకు అనుమతించాలని అభ్యర్థించారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు జగన్ నివాసం వెనుక రోడ్డులో బారికేడ్లను తొలగించారు.

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు : మంత్రి



విశాలాంధ్ర-మంగళగిరి: జనసేన పార్టీ విజయం కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసిన నాయకులకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనను కలిసిన నాయకులకు హామీ ఇచ్చారు. తెనాలిలో ఘనవిజయం సాధించి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్‌ను జనసేన నాయకులు కంకణాల శంకర్ సోమవారం కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ పార్టీకోసం పనిచేసిన అందరినీ గుర్తించి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు. కూటమి ప్రభుత్వం లో ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతానన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి సత్కరించిన వారిలో జనసేన నాయకులు తేజ, కంకణాల హనుమంతరావు, చెన్నం వీరాంజనేయులు, బూనం రామారావు తదితరులు ఉన్నారు.

పశ్చిమ బెంగాల రైలు ప్రమాదం దురదృష్టకరం : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-మంగళగిరి: పశ్చిమ బెంగాల్ రాష్ట్రం న్యూ జల్పాయిగురి ప్రాంతంలో చోటు చేసుకున్న రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందని ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పర్యావరణ అటవీ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో విచారణ వ్యక్తం చేశారు. కాంచనజంగ రైలును గూడ్స్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో 15 మంది మరణించడం దురదృష్టకరం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యసేవలు అందిం చాలని రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్నాను. ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన కవచ్ సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలకి తావులేని ప్రయాణాన్ని ప్రజలకు అందించాలి.

ఘనంగా ఈదుల్ అజ్‌హా పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర- తెనాలి : త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకు ప్రతీక అయిన ఈదుల్ అజ్‌హా (బక్రీద్ పం డుగ) పర్వదిన వేడుక లను సోమవారం పట్టణానికి చెందిన ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణానికి చెందిన దాదాపు పాతిక మసీదుల పరిధిలోని ముస్లింలు, ముతవల్లీలు ఉదయాన్నే నూతన వస్త్రములు ధరించి, తలపై టోపీలు పెట్టుకొని 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లాఇలాహ ఇల్లల్లాహు అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వలిల్లాహిల్‌హంద్' అనే స్తోత్రాన్ని పఠిస్తూ, సంప్రదాయం ప్రకారం ఏమీ భుజించ కుండా పరగడుపుతోనే చెంచుపేటలోని ఈద్గా మైదానంలో రైల్‌పేట మసీదు ఇమామ్ హాఫీజ్ ఇమ్రాన్‌బేగ్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల తరువాత నమాజ్ చేశారు. ఈదుల్ అజ్‌హా పర్వదిన నమాజ్‌ను ఏమీ భుజించకుండా పరకడుపునే చేయాలి. పైగా ఖుర్బానీ (పశుత్యాగం) ఇచ్చేవారు విధిగా ఈదుల్ అజ్‌హా నమాజ్ చదివిన తర్వాతే ఖుర్బానీ ఇవ్వాలి. గాంధీనగర్‌లోని మస్జిద్-ఏ-ఆయేషా సిద్దిఖాలో ముఫ్తీ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చారిత్రాత్మక జామియా మస్జిద్‌లో హాఫీజ్ ఎం.డి. ఇమ్రాన్ ఆధ్వర్యంలోను, రైస్‌కాలనీలోని మస్జిద్-ఏ-ఉస్మానియాలో హాఫీజ్ మొహమ్మద్ అలీ నేతృత్వం లోను, పాండురంగపేటలోని మక్కా మసీదులో మౌలానా ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఉదయం 7.30 కు నమాజ్ చేశారు. ఈద్గా ప్రక్కనే ఉన్న ముస్లిం శ్మశాన వాటికకు వెళ్ళి చనిపోయిన పెద్దల సమాధులపై పూలుచల్లి నివాళులర్పించారు. నమాజ్ అనంతరం ఇంటికి చేరిన పిదప ఆర్థిక స్తోమత కలవారు ఖుర్బానీ (పశుత్యాగం) కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా పొట్టేలును ఖుర్బానీ ఇచ్చిన వారు ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన వారు తీసుకుని, రెండవ భాగాన్ని బంధువులకు, మూడవ భాగాన్ని పేదలకు పంచి పెట్టారు. ఈ పర్వదినాన్ని 'ఈదె ఖుర్బాన్' అనికూడా వ్యవహరిస్తుంటారు.

చాలా కష్టపడుతున్నావ్... కీపీటప్ హరి : మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు: జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లటం లోనూ, మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ చాలా కష్టపడ్డావ్ కీపీటప్ హరి అంటూ జనసేన రాష్ట్ర నేత, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరిని ఆశీర్వదించారు. నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవి వచ్చిన నేపథ్యంలో సోమవారం ఆయనను ఆళ్ళ హరి దుశాలువతో సత్కరించారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇలాగే కష్టపడుతూ ముందుకు నడువు మంచి భవిష్యత్తు ఉంటుందంటూ నాదెండ్ల మనోహర్ ఆళ్ళ హరి భుజం తట్టి ప్రోత్సహించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు చాలా గొప్పవన్నారు. పవన్ ఆలోచనలు మొత్తం సమాజం, దేశం గురించేనని ఆయన బాటలో నడవటం అందరికి గర్వకారణమన్నారు. కూటమి నేతృత్వంలో రాష్ట్రంలో మంచి విప్లవాత్మక మార్పులు రానున్నాయ న్నారు. ప్రజలు మనమీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించేలా జనసేన శ్రేణులు మరింత కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. కార్యక్రమంలో నరాలశెట్టి సీతారామయ్య , దళవాయు సుబ్రహ్మణ్యం, అత్తోట మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్

విశాలాంధ్ర-తెనాలి : చిన్మయ మిషన్, తెనాలి వారు 9, 10 తరగతులలో మంచి మార్కులు సాధిం చిన విద్యార్థులకు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. స్థానిక సుల్తానాబాద్‌లోని కుమార్ పంప్స్ ఆవరణలోని సత్సంగ్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ, ప్రతి మనిషికి విద్య తద్వారా వచ్చే జ్ఞానం చాలా అవసరమని, ఈ జ్ఞానము ద్వారా వివేకము అలవడుతుందని, అందువలన తెలివి వుండి చదువుకోవడానికి ఆర్థికంగా వెసులుబాటు లేని విద్యార్థులకు సహాయము చేయడం చిన్మయ మిషన్ దేవీ గ్రూప్ సభ్యుల ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ సంవత్సరం 14 మందికి 80 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు పాల్గొన్నారు.

లోకేష్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంత్రి నారా లోకేష్ ను సోమవారం మంగళగిరిలో రాష్ట్ర వికలాంగుల ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందు వెంకట్రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో పాల్గొని గెలుపులో భాగమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దర్శి నియోజకవర్గ అధ్యక్షులు పూసల ఓబయ్య, ఎనుముల ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అమలయ్యేలా బాధ్యత వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన సంస్థ విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రెండో సంతకం చేయటం పట్ల అవగా హన సంస్థ హర్షం ప్రకటించిందని అవగా హన సంస్థ కార్యదర్శి కొండా శివరామి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భయభ్రాంతు లైన ప్రజలకు ముఖ్యమంత్రి సంతకం ఒక ఊరటనిచ్చిందని, అయితే ఈ సంత కం అమలుకు ఆటంకాలెన్నో ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాక్ట్ కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకే జగన్ సర్కారు అత్యుత్సాహం కనపరిచి ఈ నల్ల చట్టానికి ఆమోద ముద్ర వేసిందని, అందుకు భారత రాష్ట్రపతి ఆమో దం ముద్ర కూడా లభించిందన్నారు. యువతకు, వృద్ధులకు, ఆకలితో ఉన్న వారికి ఇవి చాలా ఉపయోగమని, అయితే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అంత సులువుకాదని హితవు పలికారు. రాజ్యాంగ, న్యాయపరమైన పలు అంశాలు ముడిపడి ఉన్నాయని, బిల్లు క్యాబినెట్‌కు వెళ్లాలని, తక్షణం రద్దు కావాలంటే ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. తరువాత గవర్నర్, రాష్ట్రపతుల ఆమోదం పొందాలని, రాష్ట్ర ప్రభుత్వంమే చిత్తశుద్ధితో కృషి చేయాలని శివరామిరెడ్డి కోరారు.

నిరుద్యోగులు ఆశలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నిరుద్యోగుల ఆశలను నెరవేర్చడమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పెట్టిన 5 సంతకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టిన జగన్మోహన్ రెడ్డికి చెంప దెబ్బలాగా డీఎస్సీ పై సంతకం పెట్టడం చూస్తే ఉద్యోగుల కోసం ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందన్నారు. నిరుద్యో గులు ఐదేళ్ల పాటు తమ విలువైన సమయాన్ని కోల్పోయారు. ప్రజల ఆస్తిని కబ్జా చేసుకునే విధంగా, ఆస్తులుకు రక్షణ లేని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చారని, జగన్ సర్కారు రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించేలా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేశారని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాష్టారు మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ల పాలనలో అనాలోచిత, కక్ష పూరిత నిర్ణయాలతో అభివృద్ధిలో రాష్ట్రాన్ని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లిన జగన్ రెడ్డి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడిన రాష్ట్ర ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, దామచర్ల శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి అభినందనలు తెలిపిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు

విశాలాంధ్ర-తుళ్లూరు : సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మంత్రిగా బాధ్య తలు తీసుకున్న సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, ట్రైబల్ ప్రజా సమైక్య జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్ కలిసి అభినందనలు తెలిపారు. నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదివాసి గిరిజన అభివృద్ధి కోసం సంక్షేమం కోసం కృషి చేయాలని, గిరిజన గ్రామాలు తాగునీటి విద్య వైద్యం మెరుగైన వసతులు కల్పించి ఎస్టీ సప్లై సబ్ ప్లాన్ నిధులు గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టాలని కోరారు. విద్యార్థులకు సంక్షేమ హాస్టల్‌లో మెరుగైన పౌష్టిక ఆహారం అందించాలని, సంక్షేమ హాస్టల్లో గిరిజన పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మంత్రిని కోరారు.

వయోవృద్ధుల వేధింపులపై ప్రభుత్వ యంత్రాంగాలు స్పందించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ అంతరించిపోతున్న నేపథ్యంలో కొడుకులు కూతుళ్ళ పై ఆధారపడ్డ వయోవృద్ధులను అనేక కారణాలతో ఇటీవల వేధించటం బాగా పెరిగిపోయిందని వారిపై అమానుషంగా దాడి చేసి చంపటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలని ఇటువంటి సంఘటనలపై తక్షణం ప్రభుత్వ యంత్రాంగాలు స్పందించి నిందితులను అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణం విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చాగంరెడ్డి పరమేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఓవర్ బ్రిడ్జి రైల్వే బ్యారెక్స్ వద్దగల రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల అనంతపురంలో మామపై కోడలు దారుణంగా కొట్టి హింసించిన ఘటనను ఖండిస్తూ సమావేశం నిర్వహించారు. సభకు జిల్లా అధ్యక్షులు బైసాన్ని కైలాస్ నాథ్ అధ్యక్షులు వహించగా ముఖ్య సలహాదారు వల్లూరి సదాశివరావు మాట్లా డుతూ శతాబ్దాల పాటు విలువలతో కూడిన భారతీయ సమాజంలో వస్తున్న మార్పులు బాధాకరమన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రదర్శనగా స్థానిక బ్రాడీపేట అంబేద్కర్ కూడలి వద్ద బ్యానర్ పట్టుకొని వృద్ధుల పై వేధింపులు సిగ్గు సిగ్గు, వృద్ధులపై దాడులను అరికట్టాలి, వృద్ధులను వేధిం చిన వారిని తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలు ఇచ్చారు. విశ్రాంతి ఆర్టీసీ నాయకులు వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, రాంబాబు, కే కామేశ్వరరావు, మురళీకృష్ణమూర్తి, సుబ్బారావు, చావా రమేష్ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలసిన కూనంనేని వెంకట రమణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు కూనంనేని వెంకటరమణ సోమవారం మంగళగిరిలో రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు పూల బోకేను అందించి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 5 సంవత్సరాల అంధకార, మూర్ఖ, అవినీతికర పాలననుండి రాష్ట్రం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అనాలోచిత నిర్ణయాలతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యాంధ్ర ప్రదేశ్ రథసారథి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి జాతీయ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచేలా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మాచర్లలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం 9 గంటలకే ముస్లిం లంతా పాత మాచర్లలోని ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. బక్రీద్ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఈద్గా కు చేరుకొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి తెలుగు దేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఇకనుండి ప్రజలంతా స్వేచ్ఛా జీవితం గడపవచ్చునని, ప్రజలకు మంచి జరగాలని అల్లాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట టీడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-రెంటచింతల : త్యాగ నిరతిని చాటి చెబుతూ దైవం పట్ల ఆరాధన భావాన్ని పెంచే బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగను సోమవారం మండలంలోని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఉదయాన్నే స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి పాయసం సేవించి అల్లా నామస్మరణతో ఈద్గాలకు చేరుకున్నారు. రెంటచింతల, తుమ్మకోట, పాల్వా యి, మల్లవరం, మంచికల్లు గ్రామాల్లోని మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దలు ధార్మిక సందేశాలు ఇచ్చారు. బక్రీద్ పండుగ సమాజంలోని వ్యక్తుల్లో దానగుణాన్ని, త్యాగనిరతిని పెంపొందిస్తుందని, పండుగ సంతోషంలో కుటుంబ సభ్యులతో పాటు పేదలు, బంధువులు, ఇరుగు పొరుగు వారిని కూడా భాగస్వామ్యం చేయాలని మత గురువులు ఈ సందర్భంగా ఉద్బోధించారు. పండుగ సందర్భంగా రెంటచింతలలోని మర్కస్, జామియా మసీదులతో పాటు తుమ్మకోటలోని పురాతన ఆలంగీర్ మసీదు విద్యుత్ దీపాలకరణలతో ధగధగలాడాయి.

నూజెండ్ల మండల ప్రధాన కార్యదర్శిగా చందారపు వెంకట్‌గిరి నియామకం

విశాలాంధ్ర-వినుకొండ : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముతోటి పౌలు చేతుల మీదుగా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం రవ్వారం గ్రామం నుండి నూజెండ్ల మండల ప్రధాన కార్యదర్శిగా చందారపు వెంకట్ గిరిని నియమించడం జరిగింది. అలాగే నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడిగా రాయపూడి కొండ గురవయ్యను నియమించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం జిల్లా ముఖ్య సలహాదారుడు రుద్రపాటి రాజు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కారంపూడి మైనర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు. మండలం పరిధిలోని ఉన్నటువంటి ప్రతి మాల పల్లెను సందర్శించి మాల మహానాడు కమిటీ ని బలోపేతం చేయుట కొరకై కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు తిరిగి మాల మహానాడు కమిటీని బలోపేతం చేసి అనేక పదవులు ఇంకా భర్తీ చేస్తామని మీడియా ద్వారా మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరిని కలుపుకొని ఎక్కడ అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందో ఈ మాల మహానాడు కమిటీ వారికి అండగా ఉంటుందని న్యాయ పోరాటం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది.

శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ : భక్తి ప్రభత్తులతో, వివిధ కైకేర్యాలతో గత రెండు రోజులుగా వైభవంగా జరుగుతున్న శ్రీ కోదండ రామాలయ ప్రథమ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి ఉత్సవ మూర్తులకు కలశస్నపన, భక్తులచే అభిషేకములు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. స్థానిక శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు అభిషేక, పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. వేద పండితులు శ్రీ నారాయణం శశాంక్, జయచంద్, మోహనకృష్ణ, ఆలయ అర్చకులు నారాయణం రామ మోహన్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, ఆలయ ఈవో కొల్లి హనుమంతరావు, శివలింగ ప్రసాద్, చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేని సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారికి ఊరేగింపు మరియు కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగ పవన్ కుమార్‌లు తెలియజేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ సత్సంగ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యరపతినేనికి తెలుగు తమ్ముళ్ళ ఘన స్వాగతం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో గురజాల అసెంబ్లీ నియోజక వర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించి, గురజాల పీఠం కైవసం చేసుకున్న అనంతరం తొలి సారిగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అడుగిడిన సందర్భంగా ఆయనకు తెలుగు తమ్ముళ్ళు, అభిమానులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యరపతినేని వెంట మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

సమాజంలో చైతన్యం నింపిన అక్షర సేనాని రామోజీరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో చైతన్యం నింపిన అక్షర సేనాని ఈనాడు సంస్థల అధినేత చెరుకూరు రామోజీరావు అని కళాసాధ అధ్యక్షులు బిళ్ళా అశోక్ అన్నారు. సినిమా అంటే కేవలం వినోదం కాదు..విజ్ఞానం కూడా అని చాటిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాయకుడు టి.దిలీప్, కొండా శివరామిరెడ్డి, లక్ష్మి, రాజశేఖర్, వెంకాయమ్మ, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పున : ప్రారంభించాలి

ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ శివయ్య భవన్, సీపీఐ కార్యాలయంలో, ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ రకాల పథకాలు అమల్లో ఉన్నాయి. 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించి కార్మికుల ఆకలి చావు లకు అప్పులకు కారకుడు అయ్యాడు. సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా? 1600 కోట్లు తీసుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారు. బోర్డులోని సభ్యులకు క్లయిం చెల్లించకుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారన్నారు. కార్మికులు పని ప్రదేశంలో ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైన, చనిపోయిన, లేదా సహజ మరణం పొందిన పట్టించుకునే నాథుడు లేడన్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పున: ప్రారంభించాలని ఏఐటీయూసీ ఏరియా కార్య దర్శి బూదాల శ్రీనివాసరావు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోమవరపు దావీదు, ఎస్. కె మస్తాన్, రాయబారం వందనం, కొప్పె రపు మల్లికార్జున, బాబు, సామేలు, సుభాని, భాస్కర్, పాల్గొన్నారు.

శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వినుకొండ : శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. భగవంతుడిపై విశ్వాసం, నిస్వార్థ గుణానికి మారు పేరుగా బక్రీద్ పండుగ నిలుస్తుందని అందరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోరికలు, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్‌లో దాగి ఉన్న ప్రధాన పరమార్థం అని తెలిపారు. బక్రీద్ సందర్భంగా వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం బోధకులు బక్రీద్ సందేశం ఇస్తూ మంచి వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ పరస్పరం సౌహార్దతతో మెలగాలని సూచించారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు బక్రీద్ స్ఫూర్తితో వినుకొండ ప్రజలంతా సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈద్గా అభివృద్ధి చేయాలని గతంలో ముస్లిం సోదరలు అనేకసార్లు కోరారని, వారి కోరిక మేరకు తప్పకుండా తనవంతు సహకా రం అందిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చాయని కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఈద్గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలానే పెద్ద షాదీఖానా కావాలని ముస్లింలు గతంలో కోరారన్న జీవీ ఎస్‌ఎస్సీ కాలనీలో తప్పనిసరిగా షాదీఖానా నిర్మాణాన్ని చేపడతామన్నారు. రానున్న 2-3 సంవత్సరాల్లో షాదీఖానాను పూర్తి చేసేలా ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు ముస్లింలు ఎంతో సహకారం అందించారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈద్‌తో అందరి జీవితాలు ఆనందోత్సాహాలతో నిండాలని, కష్టాలన్నీ తొలగి, కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటున్నా జీవి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, టీడీపీ నాయకులు సౌదగర్ జానీ భాష, గోల్డ్ కరిముల్లా, రియల్ ఎస్టేట్ జానీ, అజీజు, కొండముట్ల సుభాని డబ్బా సుభాని, ఫరీద్, చికెన్ బాబు, సాహెబా, జిమ్ జాని, షబ్బీర్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలతో కలిసి జీవీ ప్రత్యేక ప్రార్థనలు

'ఉపా' చట్టం లాంటి నిర్బంధ చట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ప్రపంచ ప్రఖ్యాత రచయిత అరుంధతి రాయిపై బనాయించిన "ఉపా" కేసులు వెంటనే ఎత్తివేమాలని పిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణనాయక్, సీపీఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ ఒక ప్రకటనలో కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. 2010లో ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో అరుంధతి రాయి ప్రసంగాన్ని తప్పుపడుతూ 14 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడం సరైన విధానం కాదన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించింద న్నారు. దానిని దృష్టిలో పెట్టుకోకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభావంతో, వారు నియమించిన గవర్నర్లు, అధికారులు విచ్చలవిడిగా "ఉపా" చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసులపై, పౌరహక్కుల, ప్రజా సంఘాలపై, మేధా వులపై, తమ రాజకీయ ప్రత్యార్థులపై ఇలా ఈ చట్టాన్ని ఉపయోగించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కక్ష సాధింపు చర్యలు మానుకొని "ఉపా"చట్టాన్ని రద్దు చేయాలని, పౌరుల స్వేచ్ఛను కాపాడాలన్నారు.

త్యాగనికి ప్రతిరూపం బక్రీద్

విశాలాంధ్ర-అమరావతి: త్యాగనిరతకి ప్రతిరూపమైన బక్రీద్ పండగను ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం ఘన ంగా జరుపుకున్నారు. ఈద్గా వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థ నలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఆనందోత్సవాలతో ఒకరినొకరు ఆళంగన చేసుకుని బక్రీద్ విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలో జరిగిన ప్రార్థన ఈద్గాతో పాటు మండల పరిధి లోని వివిధ గ్రామాలలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు నిర్వహించుకున్నారు.

సాటి మనిషికి సహాయం చేయడమే మానవత్వం

విశాలాంధ్ర-పెదకూరపాడు: సాటి మనిషికి సహాయం చేయడంలోనే మానవత్వం ఉందని ఇమామ్ ముస్తఫా అన్నారు. సోమవారం జడ్పీ హై స్కూలు సమీపంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెదకూరపాడు గ్రామంలోని ఏడు మసీదులకు మండల పరిధిలోని పాటిబండ్ల, లగడపాడు, తమ్మవరం, పరస, తాళ్లూరు, చిన్నమక్కెన, పొడపాడు వివిధ మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరు ముస్లిం మైనార్టీలని, సాటి మనిషికి సహాయం చేయడంలో మానవత్వం ఉంది అని అన్నారు.

భక్తి శ్రద్ధలతో గాయత్రి మాత జయంతి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో గీతా మందిరంలో సోమవారం గాయత్రీ మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి మాత ఉపాసకులు, ఆధ్యాత్మిక గురువులు అంకారావు మాస్టారు పాల్గొని గాయత్రి మాత చిత్రపటాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి హోమం నిర్వహించి, గాయత్రి మాత విశిష్టత సత్సంగం ఏర్పాటు చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అబ్బురాజుపాలెం గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి అచ్చె నాయుడుకి అభినందనలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: నరసరావుపేట పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు భాష్యం ఆంజనేయులు, రైతు సంఘం బృందం సోమవారం మంత్రి అచ్చెం నాయుడుని కలిసి బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీకి, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరితో ఆప్యాయతగా పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి అచ్చెనాయుడు సేవలు మరువలేమన్నారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి సాధించటం శుభ పరిణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్యులు మాచిరాజుని సన్మానించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-అమరావతి: మండల కేంద్రమైన అమరావతికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు వేణుగోపాల్‌ని టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ మీరావలి తన మిత్ర బృందంతో కలిసి సోమ వారం పూలదండలు, శాలువాతో ఘనంగా సత్కరించి అమరేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ మీరావలి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం లో పాల్గొన్న మాచిరాజు వేణుగోపాల్ ఈ సంవత్సరం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని చెప్పడం జరిగింది అన్నారు. మాచిరాజు వేణుగోపాల్ చెప్పినట్లు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో పాటు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా మాచిరాజు వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని మీరావలి అన్నారు.

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాలలో గల మసీదులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వారు ఒకరికొక్కరు ఈద్ ముబారక్ చెప్పుకు న్నారు. మండలంలో గోగులపాడు, అలవాల, మునమాక, విప్పర్లపల్లి, రొంపిచర్ల, సంతగుడిపాడు, కర్లకుంట, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డ్ పేట తదితర గ్రామాలలో గల ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు.మానవాళికి ప్రేమ, త్యాగనిరతిని నేర్పించిన ఈ పండుగ విశిష్టత గురించి ముస్లిం పెద్దలు, ముజాఫర్లు వివరించారు. అనంతరం పేదలకు, భిక్షగాళ్ళకు తమకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు.

జగన్ పాలనలో అంతా అవినీతి అక్రమాలే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ : ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు ఆశలు త్వరితగతిన నెరవేర్చనున్నారని. వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు అన్నారు. సోమవారం రాత్రి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల జీవనాడి. పోలవరం ప్రాజెక్టు. అమరావతి రాజధాని వేగంగా పూర్తవుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా మంత్రులు ఎమ్మెల్యేలు తీవ్ర కృషి చేయనున్నారని జీవి అన్నారు. పోలవరం పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అంతా అవినీతి అక్రమాలేనని, పేదలకు 30 లక్షల ఇళ్లు అని చెప్పి ఐదు శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్ రెడ్డి దేశవ్యాప్తంగా రాజభవనా లాంటి 9 ప్యాలెస్‌లు నిర్మించుకొని, ఆస్తులపై మమకారం చావక. విశాఖపట్నంలో కళ్ళు జిగేల్ మనిపించే విధంగా 500 కోట్లతో దర్బారు నిర్మించుకున్నాడని జీవి విమర్శించారు. ఐదేళ్లపాటు అంతా గజ దొంగల పాలన జరిగిందని అన్నారు. ఆనాడు కోడెల శివప్రసాద్ పై ఫర్నిచర్ అవినీతి అంటూ, ఆయన మృతికి కారణమైన జగన్ రెడ్డి 45 కోట్లతో ఇంటిలో ఫర్నిచర్ ఎలా ఏర్పాటు చేసుకున్నాడని అన్నారు. ఎన్నికల సమయంలో వినుకొండ ప్రజలకు తాను చేసిన వాగ్దాలన్నింటినీ నెరవేరుస్తానని జీవీ అన్నారు. జనసేన నాయకులు కే నాగ శ్రీను మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని అది పరిష్కరించాలని. అలాగే మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు వినుకొండలో, గంజాయి దిగుమతి నియంత్రించలేక యువతను పెడదారి పట్టించాడని, గంజాయి దిగుమతి పూర్తిగా నిషేధించేలా, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎన్డీఏ నాయకులు పివి సురేష్ బాబు. రాఘవులు. అంజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల కోర్టు నందు

O.S NO : 402/2022

బిట్వీన్ :
కోనమనేని మాధవి లత - వాది
వర్సెస్
దొడ్డ చెన్నకేశవరావు, తండ్రి నాగేంద్రరావు, R/o. D.No.7-21, వినుకొండ రోడ్డు, ఆర్టీసీ కాలనీ, లింగం గుంట్ల, అగ్రహారం, నరసరావుపేట పట్టణం, పల్నాడు జిల్లా - ప్రతివాది

పై నెంబరు దావానందు ప్రతివాదికి దావానమును అందు నిమిత్తంపై తెలిపిన చిరునామాకు ఎన్నిసార్లు కోర్టువారు సమన్లు వంపినసూ తీసుకొనక బుద్ధిపూర్వకంగా సమనులను వెనక్కి పంపుచున్నారు కావున ఈ పేపర్ ప్రకటననే సమన్లుగా భావించి ది.27/06/2024న పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, వకీలు గారి ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షమున పై దావాను తీర్మానించెదరు.
వాయిదా ది.27/06/2024.
ఉదయం 10:30 గంటలకు.

గంగుల శ్రీనివాసరావు, న్యాయవాది
మాచర్ల.
సెల్ : 9949436276, 6300668405.

త్యాగాలతో పునితమైన బక్రీద్

విశాలాంధ్ర-అమరావతి: త్యాగాలతో పునితమైన బక్రీద్ పండుగ సందర్భంగా పురస్కరించుకొని అమరావతిలోని సోమవారం జామియా మసీదులో ముస్లిం సోదరులతో పాటు పెదకూరపాడు నియోజక వర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవీణ్ స్థానిక ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరి నొకరు ఆలంగనం చేసుకొని శాంతి సామరస్యాలను నెలకొల్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు.

పిడుగురాళ్లలో భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణ అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు జానపాడు రోడ్ లోని ఈద్గానందు నమాజ్‌లో పాల్గొన్నారు. పండుగ విశిష్టత గురించి పట్టణ అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఉస్మాన్ వివరించారు. ఖురాన్ ప్రకారం.. భూమిపైకి అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరన్నారు. బక్రీద్ రోజున ఖుర్బాని ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని, ఖుర్బానీ చేసిన మాంసాన్ని పేదలకు పంచి వారు కూడా పండుగను అందరితో పాటు ఆనందంగా జరుపుకోవటానికి దోహదపడుతుందనీ ఎండీ ఉస్మాన్ అన్నారు. అనంతరం ముఫ్తి అబ్దుల్ ఖాదర్ పండుగ నమాజును చదివించారు. ఖుత్బా అనంతరం దువా చేసిన తర్వాత ఒకరినొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-వినుకొండ : బల్లాపల్లి మండలం రావులాపురం గ్రామంకు చెందిన మేకల రాజు, మేకల దుర్గా ప్రసాద్ రెండు నివాస గృహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి దగ్ధ మైనవి. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనే యులు దృష్టికి ఈ విషయాన్ని తీసుకు రాక వారు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా బాధితులకు బట్టలు,వంట సామాగ్రి, బియ్యం, ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్ అలాగే టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఆళ్ళ మన్నయ్య వెంకట కోటయ్య, ఎలిశెట్టి రంగయ్య పలువురు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టు

I.P.8/2024

బిట్వీన్ :
చలవాది వీరాంజనేయులు - పిటిషనర్
మరియు
ఐత్తుల వెంకటరామిరెడ్డి వగైరాలు - రెస్పాండెంట్స్

To
R-1 : ఐత్తుల వెంకటరామిరెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, 47 సంవత్సరములు, వ్యాపారం, %=/శీ H.No.5-17, తంగెడ గ్రామం దాచేపల్లి మండలం పల్నాడు జిల్లా.
R-2 : సూదా కృష్ణమూర్తి, తండ్రి నరసయ్య, 65 సంవత్సరములు, వ్యాపారం, R/o H.No.3-52, తంగెడ గ్రామం దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-3 : వీరవల్లి అంజిరెడ్డి, తండ్రి పెద్ద చౌదర్ రెడ్డి, 70 సంవత్సరములు, R/o H.No.4-8/A, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-4 : పోతుల రాంబాబు తండ్రి పున్నయ్య, 50 సంవత్సరములు, వ్యవసాయం, R/o. H.No.7-26/B, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-5 : వీరవల్లి పరమేశ్వరి, భర్త సీతారామిరెడ్డి, 50 సంవత్సరములు, వ్యవసాయం, R/o. H.No. 4-33, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-6: కటికల జానీభాషా, 70 సంవత్సరములు, వ్యాపారం, R/o, H.No.5-47, చిన్న పేర్ల చావిడి, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-7 : దాసరి అనిత శివకుమారి భర్త నరసింహారావు, 30 సంవత్సరములు, వ్యవసాయం, R/o,H.No.9-12, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-8 : పోసా సంజీవ్ తండ్రి వీరయ్య, 37 సంవత్సరములు, వ్యవసాయం, R/o, H. No.1-10, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-9 : షేక్ చిన్న ఖాదర్ వలీ @ లైటింగ్ ఖాదర్ వలీ, తండ్రి మెషిన్ మస్తాన్ 50 సంవత్సరములు, వ్యాపారం, R/o, H.No.4-362, సాయిబాబా గుడి వెనుక, నాదెళ్లపల్లి గ్రామం, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.
R-10 : జొన్నలగూటి సాంబశివరావు, తండ్రి గాంధీ, 40 సంవత్సరములు, వ్యాపారం, R/o, H. No.20/26/65/1, రైస్ కాలనీ, చినరావూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా.
R-11 : బుల్లెట్ నాగేశ్వరరావు, తండ్రి ఆంజనేయులు, 60 సంవత్సరములు, R/o, H. No.6-13-1, నందివెలుగు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా.
R-12 : ఆరె గురవమ్మ భర్త వెంకటేశ్వర్లు, 60 సంవత్సరములు, వ్యవసాయం, R/o,H. No.1-95/A, వీరభద్ర గుడి ప్రక్కన, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-13 : పరిమి సైదులు తండ్రి కోటేశ్వరరావు, 50 సంవత్సరములు, వ్యాపారం, R/o, H.No.6-13-1, ఐరికేపల్లి గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-14 : ఐత్తుల నాగార్జున తండ్రి రామయ్య, 35 సంవత్సరములు, R/o, H. No.21-37-11, రామలింగేశ్వరపేట, రైస్ కాలనీ, చిన్న రావూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా.
R-15 : గుండు ఏడుకొండలు తండ్రి నాగేశ్వరరావు, 55 సంవత్సరములు, వ్యాపారం, R/o, H.No.7-143, దాచేపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
R-16 : అహ్మద్ మదార్ వలి తండ్రి బుడె, 35 సంవత్సరములు, వ్యవసాయం, R/o, H.No.3-8, పెద బజార్, తంగెడ గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
R-17 : ద అఫీషియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంప్లెక్స్, గుంటూరు.

పై నంబరు I.P నందు పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని పై I.Pని దాఖలు చేసినారు. శ్రీ కోర్టు వారు ది .28.06.2024 వ తేదీన మీయొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున ది.28-6-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరంతా స్వయంగా గాని లేదా వకీల్ గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలను తెలియజేయని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు I.P తీర్మానించబడునని తెలియజేయడమైనది.

చల్లా రామిరెడ్డి
పిటీషనర్ తరపు న్యాయవాది, గురజాల.
సెల్ : 9441409796.